ANDHRA JYOTI. VIJAYAWADA. Regd. No. HVJ37

★★★★ Telephones : 74212. 74343

ఆంధ్రజ్యోతి

123649

సంపుటి 17 సంచిక 308 | విజయవాడ, మే 14, 1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

కాశ్మీర్ ప్రాచీన కవిరచనపై వ్యాఖ్యానం

జమ్మూ, మే 13 — కాశ్మీరుకు చెందిన సంస్కృతాలంకారికుడు మమ్మటాచార్యుడు రచించిన "కావ్యప్రకాశ"పై ప్రాచీన వ్యాఖ్యాన మొకటి ఇటీవల బయల్పడింది. మమ్మటుడు క్రీస్తుశకం 11 వ శతాబ్ది మధ్యలో కాశ్మీరులోడివించినవాడు అయిన లిఖితప్రతిని స్థానికుడు సంస్కృత భాషావేత్త డాక్టర్ గంగాధర్ వినోద్ కనుగొన్నారు. కావ్యప్రకాశపై పెక్కు ఇతర వ్యాఖ్యానాలున్నా మమ్మటుని స్వయవ్యాఖ్యానమే అత్యంత ప్రామాణికమైనదని డాక్టరు వినోద్ అన్నారు. కావ్యప్రకాశ సంస్కృత సాహిత్యం వివిధాంగాలను వివరిస్తున్నది.

90 స్థానాలకు 1100 దరఖాస్తులు

న్యూఢిల్లీ, మే 13 — వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో జనతా పార్టీ టిక్కెట్టుకై ఇంకా అసంఖ్యాకప్రజా వీరం ఇక్కడి విఠల్‌భాయ్‌పటేల్ హౌస్‌కు హర్యానా భవన్‌కు వస్తున్నారు.

హర్యానాలోని 90 స్థానాలకు 1 100 దరఖాస్తులు అందినట్లు, దరఖాస్తులతో పాటు విరాళాల రూపేణా 1.10 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు హర్యానా జనతా పార్టీ ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టరు మంగళ్ సేన్ చెప్పారు.

"నా రాజీనామా సమస్యపై పార్లమెంటరీ బోర్డు చేసే నిర్ణయాన్ని శిరసావహిస్తాను:"

హైదరాబాద్ రాగానే ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 — కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం రేపో ఎల్లాపు చేయడం జరుగుతుంది. దాని ఎన్నికలు తర్వాత తన రాజీనామా సమస్యపై నిర్ణయం గైకొంటుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

ఢిల్లీ నుంచి నేటి ఉదయం విమానంలో ఇక్కడికు చేరిగి రాగానే శ్రీ వెంగళరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటరీ బోర్డు నిర్ణయాన్ని తాను శిరసావహిస్తానని ప్రకటించారు.

రాష్ట్రంలో అస్థిర పరిస్థితి తొలగిపోయినప్పటికీ అది ప్రస్తుతంగా, తొలగిపోక ఏమైనా వుంటుందని శ్రీ వెంగళరావు అన్నారు.

పరిపాలనా సంబంధమైన ప్రతిష్టంభనిని ఎమీ ఏర్పడలేదని, తాను పార్టీ నాయకులకు రాజీనామా సమర్పించానని. అంతే కాని అధికార పూర్వకంగా రాజీనామా ఇవ్వలేదని అందుచేత పరిపాలనాసంబంధమైన నిర్ణయాలను గైకొంటూనే వున్నానని అయన స్పష్టం చేశారు.

తాను ఢిల్లీలో శ్రీమతి ఇందిరాగాంధీతో సంప్రతింపులు జరిపానని. తర్వాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. బ్రహ్మానంద రెడ్డిని కూడా కలిసానని శ్రీ వెంగళరావు చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలవడం కొనడం ఇదే ప్రథమమని అయనఅన్నారు.

పదిహిమిషాలు మాత్రమే శ్రీ బ్రహ్మానందరెడ్డితో చర్చించారని ఢిల్లీ నుంచి వచ్చిన వార్తల గురించి అడుగగా, తాను ఎన్నడు దీర్ఘ చర్చలు జరపలేదని, అయిదు పది నిమిషాల చర్చలతోనే సమస్యలను పరిష్కరించే పద్ధతిని అనుసరిస్తానని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

నదీజలాల వంటి క్లిష్ట సమస్యనే అరగంట చర్చలో పరిష్కరించడం జరిగిందని అయన గుర్తు చేశారు.

మంత్రులెవరు రాజీనామా చేయలేదని శ్రీ వెంగళరావు అన్నారు.

ముఖ్యమంత్రికి విమానాశ్రయంలో ఘన స్వాగతం చెప్పారు. మంత్రులు శ్రీ ఎ. నరసారెడ్డి, శ్రీ అంజయ్య, శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ జనమోలు వెంకట్రావు, శ్రీ కె. బి. నరసప్ప, శ్రీ బత్తిన సుబ్బారావు పెక్కుమంది కాంగ్రెసు శాసన సభ్యులు విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పినవారిలో వున్నారు.

మణిపూర్‌లో కాంగ్రెస్ మంత్రి వర్గం రాజీనామా

ఇంఫాల్, మే 13 — మణిపూర్‌లో శ్రీ దోరేంద్రసింగ్ వారుక త్వానగల కాంగ్రెసు మంత్రివర్గం నేడు రాజీనామా చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ సింగ్ నేటి ఉదయం రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.సి. సింగ్‌కు తమ మంత్రివర్గ రాజీనామాను సమర్పించారు.

మంత్రివర్గం రాజీనామాను రాష్ట్ర గవర్నర్ ఆమోదించారని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకు అధికారంలో కొనసాగవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారని రాజ్‌భవన్ వర్గాల ద్వారా తెలస్తున్నది.

అధికార ప్రకటన అతడువారా వెలువడుతుందని వారు పేర్కొన్నారు.

మణిపూర్ శాసనసభలోని 60 మంది సభ్యులలో కాంగ్రెసు పార్టీ ఇప్పుడు 21 మందితో మైనారిటీ పార్టీగా మారిపోయింది కాబట్టి మంత్రివర్గం రాజీనామా చేసింది సభ్యులచే పార్టీ ఫిరాయింపుల వలన ఈ పరిస్థితి ఏర్పడింది.

శాసనసభలో జనతా పార్టీకి 33 మంది సభ్యులున్నారని, తాము మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయగల స్థితిలో వున్నామని జనతా పార్టీ నాయకులు శ్రీ వై. షెకోజా (ఎం.పి.) ప్రకటించారు.

లోకంతీరు

"మీరు మరి ఇంత లెవి తక్కువ వాళ్ళు ఏమిటండీ? అవతల పార్టీవాళ్ళు చేర్చుకుంటూరో లేదో కనుక్కోకుండా పున్న పార్టీకి రాజీనామా ఇస్తారా?"

హైదరాబాద్‌లో ఎ. జి. ఆఫీసు ముందు చిన్నపిల్లల ధర్నా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 — పదుపు కునే చిన్నపిల్లలు వందమంది నేడు అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నారు. ఎమిటి విశేషమని ఆరా తీయగా రాష్ట్రంలో ఉర్వందరంగా రిటైరు అయిన 6 000 పైగా ఉద్యోగుల పిల్లలని తేలింది.

తమ తల్లితండ్రులు విధ్వంధంగా రిటైర్ చేయబడినందువల్ల తమ పదుపు ఎలా చెల్లిస్తున్నది. తమ కుటుంబాభ్యులు ఎలా బాధ పడుతున్నదీ వారు వివరించారు. ఇందులో ఎక్కువగా ముస్లిం లున్నారు

ఈ నెల 20 వ తేదీ నుంచి అంచెలవారి విరాహారదీక్షలు ప్రారంభించనున్నట్లు రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఒకరు తెలియజేశారు. కేంద్రం రిటైర్ చేయబడిన వారి పట్ల సానుభూతితో వున్నప్పటికి ఆత్యయిక పరిస్థితిలో మన రాష్ట్రంలో జరిగిన ఈ దారుణాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని శ్రీ మూరె చెప్పారు.

'కాంగ్రెసు పార్టీలో ఆత్యయిక పరిస్థితి'

బొంబాయి, మే 13 — దేశంలో ఆత్యయిక పరిస్థితి తొలగిపోయినప్పటికి, కాంగ్రెసు పార్టీలో ఆత్యయిక పరిస్థితి ప్రారంభమైందని లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ వై. బి. చవాన్ విన్న వేర్కొన్నారు.

దేశంలో ఆత్యయిక స్థితిని తొలగించడం మంచిపని అని శ్రీ చవాన్ పేర్కొంటూ ఆత్యయిక స్థితిలో ప్రజలపై, పత్రికలపై అనేక ఆంక్షలు విధించటం జరిగిందని అన్నారు. దేశంలో యికముందు ఎన్నడు ఆత్యయిక స్థితిని విధించడం జరగదని తాము గట్టిగా విశ్వసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

15 సంఘాలకు అక్రమంగా స్థలం కేటాయింపు

న్యూఢిల్లీ, మే 13 — ఆత్యయిక స్థితి కాలంలో ఢిల్లీలో 15 సంఘాలకు అక్రమంగా స్థలాలు కేటాయించడంవల్ల ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయల నష్టం వచ్చినట్లయింది.

చదరపు గజానికి రూపాయి చొప్పున 15 సంఘాలకు నలభై ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది.

అప్పట్లో రాజ్యాంగేతర అధికారాలు కలిగివున్నవారితో సంబంధాలున్న పలువురు వ్యక్తులతో ఈ సంఘాలు బాగా సహకరించాయి.

కేంద్ర హోంమంత్రి శ్రీచరణ్ సింగ్‌కు సమర్పించిన ఒక మెమొరాండంలో జనతా పార్టీ నాయకుడు శ్రీ మదన్ రామ్ ఖురానా ఈ అరోపణ చేశారు.

మార్కెట్‌లో దర చదరపు గజానికి రెండు వందల నుంచి నాలుగు వందల రూపాయలవరకు వుండగా, చదరపు గజానికి రూపాయి దర చొప్పున ఈ సంఘాలకు స్థలం కేటాయించినట్లు శ్రీ ఖురానా ఆరోపించారు.

'ప్రజల తీర్పు'

బొంబాయి, మే 13 — జనతా పార్టీ చరిత్రాత్మకమైన విజయాన్ని సాధించిన ఇటీవలి లోక్‌సభ ఎన్నికలను చిత్రిస్తూ ఢిల్లీలోని అసియన్ ఫిలిమ్ నిర్మించిన "ప్రజల తీర్పు" అన్న రంగుల డాక్యుమెంటరీ చిత్రాన్ని అన్ని ముఖ్యమైన సినిమా థియేటర్లలోను ఫిబ్రవరి నెలలో విడుదల చేసింది.

జనతా పార్టీ, కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారాలను కూడా ఈ చిత్రంలో చిత్రీకరించడం జరిగింది.

గాంధేయ సూత్రాలకు ఆదర్శాలకు కట్టుబడి దేశానికి సేవచేస్తామని రాజ్‌ఘాట్ వద్ద జనతాపార్టి సభ్యులు ప్రమాణం చేయడం, ప్రధాన మంత్రిగా శ్రీ మొరార్జీ దేశాయ్ ఎన్నిక మొదలయిన ఘటనలు కూడా ఈ చిత్రంలో వున్నాయి.

శ్రీ వెంగళరావు రాజీనామాపై నేడే కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 13 — ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రాజీనామాపై కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు రేపు (శనివారం) నిర్ణయం గైకొంటుంది. శ్రీ వెంగళరావు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలవనున్నారు పూర్తిగా సహకరించగలనని హామీ యిచ్చినప్పటికీ తద్వారా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనందు తాను చేసిన వ్యతిరేకమైన వ్యాఖ్యలకు శ్రీ రెడ్డి పొందిన కోపాన్ని చల్లార్చినప్పటికి, కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఎవిధంగా నిర్ణయం చేయబోతున్నదనే విషయంపై ఇప్పుడేమి చెప్పలేము,

తాను శ్రీమతి ఇందిరాగాంధీతోను, శ్రీ బ్రహ్మానందరెడ్డితోను జరిపిన చర్చలు సంతృప్తికరమని శ్రీ వెంగళరావుచెప్పారు. అయితే తాను రాజీనామాను ఉపసంహరించుకున్నట్లు చెప్పేందుకు ఆయన నిరాకరించారు. ఈ విషయం నిర్ణయించవలసింది కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు అని ఆయన అన్నారు, విభేదాలు పరిష్కారం అయ్యాయని, శ్రీ వెంగళరావు పదవిలో కొనసాగుతారని ఆయన పత్రికాప్రతినిధులు చెప్పారు.

తాను పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు నిరసనగా శ్రీ వెంగళరావు రాజీనామా చేయడాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి తీవ్ర విషయంగా పరిగణిస్తున్నారని. ఆ తర్వాత శ్రీ వెంగళరావు తనను సమర్థిస్తూ చేసిన ప్రకటనను కూడా ఆయన తీవ్రమైన విషయంగా భావిస్తున్నారనే విషయం శ్రీ రావుకు మద్దతు ఇస్తున్న కాంగ్రెస్‌వాదులు మర్చిపోతున్నారు.

శ్రీ రెడ్డి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని, శ్రీ వెంగళరావు రాజీనామా వల్ల రాష్ట్ర పార్టీ నాయకత్వంలో లోటు ఏర్పడబోదని నచ్చజెప్పగలరని తెలుస్తున్నది. శ్రీ రావు రాజీనామా వల్ల రాష్ట్రంలో ఎలుపుడు జనతా పార్టీలోకి వెళ్ళి పోగలరనే అభిప్రాయం కూడా తప్పు అని ఆయన శ్రీమతి గాంధీకి నచ్చజెప్పగలరని తెలుస్తున్నది.

శ్రీ రెడ్డి అభిప్రాయాలకు శ్రీ వై. బి. చవాన్, శ్రీ సుబ్రహ్మణ్యం పార్లమెంటరీ బోర్డు సమావేశంలో మద్దతు ఇవ్వగలరని అంటున్నారు. ఈ విషయంలో శ్రీమతి గాంధి కాంగ్రెస్ అధ్యక్షుని వ్యతిరేకించే స్థితిలో వుండరపోవచ్చు. అందువల్ల శ్రీ రెడ్డి తాను స్వతంత్రుడైన పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నానని "కీలుబొమ్మ"ను కానని నిరూపించుకొనడానికి దీన్ని ఒక అవకాశంగా తీసుకొనవచ్చు.

తాజాగా శ్రీ రెడ్డి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ, రాజీనామా సమస్య గురించి చర్చించేటప్పుడు రాష్ట్రం ప్రయోజనాలను దృష్టిలో వుంచుకోవాలని అన్నారు. అయితే ప్రశాంతంగా వుండాలని కోరుకునే వారిని ఎవరూ వత్తిడి చేయజాలరని శ్రీ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు శ్రీ వెంగళరావు బాధ్యవంగా రాజీనామాను ఉపసంహరించుకోనప్పటికి ఆ దోరణిని ప్రదర్శిస్తున్నందున. శ్రీ రావు రాజీనామా వల్ల రాష్ట్రం ప్రయోజనాలకు విఘాతం కలుగుకుండా అన్న విషయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పరిశీలించవలసివుంది.

శ్రీ వెంగళరావు రాజీనామా ఇచ్చిన మరుక్షణం, కనీసం 50, 60 మంది కాంగ్రెస్ ప్రముఖులు కాంగ్రెస్‌పార్టి నుంచి వీరాయించగలరని, శ్రీ రావు పదవిలో కొనసాగాలని కోరుతున్న కాంగ్రెస్‌వారు వాదిస్తున్నారు శ్రీ వెంగళరావు రాజీనామా చేయడానికి పార్లమెంటరీ బోర్డు అనుమతించలేదన్న అభిప్రాయంతో వీరు వున్నారు.

ఎన్నికల అనంతరం అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శరత్‌చంద్ర సిన్హా రాజీనామా చేయగా దానిని పార్లమెంటరీ బోర్డు తిరస్కరించింది. శ్రీ రావు విషయంలో కూడా అదే నిర్ణయం జరుగగలదని అయిన మద్దతుదారులు ఆశిస్తున్నారు. శ్రీ సిన్హా సమస్యకు సంబంధించి, యు. పి. మహా

(మిగతా 5 వ పేజీలో)

రాజీనామాపై కొన్ని వ్యాఖ్యలకు వెంగళరావు విచారం: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాసు వెల్లడి

న్యూఢిల్లీ, మే 13 — పత్రికలలో వెలువడిన కొన్ని వార్తల విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తనకు "విచారాన్ని"వ్యక్తం చేసినట్లు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికా విలేకరులు సమావేశంలో వెల్లడించారు.

తనను పదవిలో కొనసాగమని శ్రీ రెడ్డి కోరితే తప్ప తన రాజీనామా నిర్ణయం "తిరుగులేనిదని" శ్రీ రావు చేసిన వ్యాఖ్యకు సంబంధించినవే ఆ వార్తలని శ్రీ రెడ్డి తెలియజేశారు.

శ్రీ వెంగళరావు రాజీనామాలేఖ గురించి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు "క్రమానుసారంగా" పరిశీలిస్తుందని శ్రీ రెడ్డి చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ రెడ్డి పేరును పార్టి నాయకత్వం ప్రతిపాదించినందుకు విరసనగా శ్రీ వెంగళరావు రాజీనామా సమర్పించారు. అయితే, శ్రీమతి ఇందిరా గాంధి విన్న ఆ ఉదియుఉ మధ్య పత్యతను సాధించారు.



రాజకీయ ఖైదీలను విడుదల చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

— కేంద్ర మంత్రి శ్రీ ఫెర్నాండెజ్ ఉద్ఘాటన

బొంబాయి, మే 13 — దేశంలో రాజకీయ ఖైదీలందరిని విడుదలచెయ్యాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ ఉద్ఘాటించారు.

ఇక్కడ 'ప్రెస్ గిల్డ్' ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ ఫెర్నాండెజ్ విన్న ప్రసంగించారు.

అయితే కొన్ని రాష్ట్రాలు కనుక రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయనట్లయితే అందుకు కేంద్రం చేయులిగిం ఎమీ లేదని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఆదేశించలేదని శ్రీ ఫెర్నాండెజ్ ఉద్ఘాటించారు.

పర్సంటీ డిపాజిట్ పథకం క్రింద ఉద్యోగుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరి ప్రావిడెంట్ ఫండ్ భాగాలో జమకట్టే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రెస్ యూనియన్‌లతో చర్చించనున్నట్లు శ్రీ ఫెర్నాండెజ్ వెల్లడిచేశారు.

వేతనాలు, ధరల పథకాన్ని త్వరలో ప్రకటించడంజరుగుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

మంత్రుల భద్రతను గురించి శ్రీ ఫెర్నాండెజ్ ప్రస్తావిస్తూ, వారి భద్రతను గురించి దూరవిలేదని ప్రజలేనని ఉద్ఘాటించారు.

'ఇచ్చిన వాగ్దానాలను జనతాపార్టి నెరవేరుస్తుంది'

ఎన్నికల సమయంలో జనతా పార్టి ఇచ్చిన వాగ్దానాలను తప్పక నెరవేరుస్తుంది శ్రీ ఫెర్నాండెజ్ ఉద్ఘాటించారు ఒక వేళ మేము ఈ విషయంలో వైఫల్యం చెందితే అధికారం నుంచి వెంటనే వైదొలగుతామని కూడా ఆయన స్పష్టం చేశారు.

నిరుద్యోగ నిర్మూలనే ఇప్పుడు ప్రభుత్వం ముందున్న ప్రధాన సమస్య అని ఆయన చెప్పారు. నిరుద్యోగుల సంఖ్య రాదాపు నాలుగుకోట్లకు పెరిగినట్లు ఆయన వివరించారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 13 — విజయవాడలో నేటి గరిష్ట ఉష్ణోగ్రత 112 డిగ్రీలు

పార్టీ ఫిరాయింపుల నిరోధానికి బిల్లు

శ్రీ శాంతిభూషణ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 13 — పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా పార్టీమైనంత త్వరలో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడుతున్నట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ విన్న ఇక్కడ చెప్పారు.

ఆయన ఎత్తిన గోష్టిలో మాట్లాడుతూ, ఈ విషయం హోం మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ బిల్లు ప్రతిపాదన వల్ల ప్రభుత్వం ఉత్సుకతతో వుండదని, అలాగే పిరాయింపును నిర్వహించడం వంటి సమస్యలు పరిశీలించవలసి వున్నదని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

రాజ్యసభసభ్యుడు జనతా పార్టీలో చేరితే అది పిరాయింపు కాదనేది తన వ్యక్తిగత అభిప్రాయమని. జనతా పార్టి ఆవిర్భవం జరగాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి అధికారాలను ప్రస్తావిస్తూ, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలను రాష్ట్రపతి ఆమోదించితీరాలని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

హైకోర్టులలో పేరుకుపోతున్న కేసుల గురించి ప్రస్తావించగా, దీనికి కారణం జడ్జీల కొరత, ఆ ఎమీటు తప్ప, విషయములో కాంగ్రెసు ప్రభుత్వం చేసిన సవరణ మైన ఉన్నమేనని ఆయన చెప్పారు. పెక్కు హైకోర్టులు వందలాదిగా జడ్జీల కన్నా తక్కువ మందితో పని చేస్తున్నాయని ఆయన చెప్పారు.

మే 16 న జె.పి. స్వదేశ పయనం

పిట్స్‌బర్గ్, మే 13 — గ్రాడ్జి అనలేషన్ తరువాత, శ్రీ జయప్రకాశ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు తుల్యాభిప్రాయ పడ్డారు, అయనను మే 16న ఇండియాకు తరిగి పంపించాలని నిర్ణయించారు.

శ్రీ జయప్రకాశ్ ఇండియాకు అయిదు దేరి ఒకరోజు న్యూయార్క్‌లో ఒకరోజు లండన్‌లోనూ ఆగుతారు. అయన తగినంతగా విశ్రాంతి తీసుకోవడానికి, రక్తపోటు చికిత్సకు అయిన రెండుబోట్లు ఆగుతారు. శ్రీ జయప్రకాశ్ మే 22న ఇండియాకు చేరుకోగలరని అనుకొంటున్నారు.

బుధవారం రాత్రి అయిన ప్రశాంతంగా నిద్రపోయారు. అంతకుముందు కడుపు నొప్పివల్ల కలిగిన బాధ తొలగిపోయింది.

పన్ను శ్రీ జయప్రకాశ్ ఎంతో ఉల్లాసంగా కనపడినారు. స్వీడిష్ అస్పత్రి రెండవ అంతస్తులోని తన గదిలో శ్రీ జయప్రకాశ్ కూర్చుని వుండగా భారతీయ విలేకరులు వచ్చి ఆయనను కలుసుకున్నారు వార్తలు. విశేషాలేమిటి అయిన వారిని ప్రశ్నించారు. కొద్దిగంటల తరువాత పెరిసిజన్ విలేకరుల గోష్టిలో అమెరికా అధ్యక్షుడు శ్రీ కార్టర్ ప్రవంగింద కోరుతున్నట్లు విలేకరులు చెప్పారు. అప్పుడు శ్రీ జయప్రకాశ్ తమకు శ్రీ కార్టర్ ఎంపిన సందేశాన్ని ప్రస్తావించి శ్రీ కార్టర్ సహృదయతను ప్రశంసించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇవ్వాళ పిట్స్‌బర్గ్ నగరంలో రాయలో తిరిగేందుకు వైద్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఢిల్లీ చర్చల దృష్ట్యా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పునర్వ్యవస్థీకరణ అవకాశాలు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 — రాష్ట్రంలో కాంగ్రెసు సమైక్యతతో వ్యవహరించడానికి అనువుగా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని పునర్వ్యవస్థీకరించే అవకాశాలు వున్నాయి

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డితో జరిపిన చర్చల పర్యవసానంగా ఇట్టి పరిణామం సంభవమని పరిశీలకులు అంటున్నారు.

రాష్ట్ర కాంగ్రెసులో సమైక్యతా పరిరక్షణకు అన్ని వర్గాలవారికి సంస్థలోను, మంత్రివర్గంలోను సముచిత ప్రాతినిధ్యం వుండాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నట్లు తెలస్తున్నది.

పి.సి.సి. స్థాయిలో మార్పులకు రాజకీయ పరిశీలకులు హెచ్చుప్రాధాన్యత ఇస్తున్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా పి.సి.సి. కీలకమైన పాత్రను నిర్వహిస్తుంది. అందుచేత పి.సి.సి.లో ముఖ్యపదవుల కోసం కాంగ్రెసులోని వివిధ వర్గాలవారు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు.

సమైక్యత, సహృద్భావ వాతావరణం మంత్రివర్గం స్థాయిలో కూడా ప్రతిబింబించాలని కాంగ్రెసులోని ప్రత్యర్థివర్గం కోరవచ్చు

ఆ మేరకు మంత్రివర్గంలో కొన్ని మార్పులుచేసి కొత్తగా కొందరికి అవకాశం ఇవ్వడం అనివార్యం కావచ్చు.

మంత్రివర్గంలో మార్పులేవైనా జరగగలవా అని పత్రికరవాడు ప్రశ్నించగా ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, "ఇప్పుడు దేనికి ఆ విషయాలన్నీ" అని అన్నారు.

ఢిల్లీలో కొన్ని కీలకమైన పరిణామాలు జరిగినట్లు అభిజ్ఞవర్గాలవారు అంటున్నప్పటికి, ముఖ్యమంత్రి ఆ నిర్ణయాలను వెల్లడించడానికి ఇష్టపడడం లేదు.

అయితే, శ్రీమతి ఇందిరా గాంధి తమ పార్టికి నాయకురాలని, ఆమె ఇచ్చిన సలహాను తాను స్వీకరించినవెంటనే ఆ మేరకు జరుపుతానని అయిన అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెసువాదులు పెద్దిన ఎన్నిక సంస్థ నుంచి వెళ్ళిపోనవి కిష్టాపంతో ముఖ్యమంత్రి వున్నారు.

రానున్న ఒకటి రెండు నెలలలో కొన్ని ముఖ్యమైన రాజకీయ పరిణామాలు సంభవిస్తాయని అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల నామినేషన్

న్యూఢిల్లీ, మే 13 — కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు పార్టి కార్యవర్గ సభ్యులుగా శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ స్వరణ్ సింగ్‌లతో సహా ఎనుగురిని నామినేట్ చేశారు. పార్టి అధ్యక్షుడు నామినేట్ చేసిన మిగిలిన ఐదుగురు సభ్యుల పేర్లు : శ్రీ కమలాపతి త్రిపాఠీ, శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్, శ్రీ వీరేంద్ర వర్మ, శ్రీ హుసేన్ అహ్మద్, శ్రీ వి. బి. రాజు (పార్టి ప్రధాన కార్యదర్శి).

లోక్‌సభలో కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడి హోదాలో శ్రీ వై.బి. చవాన్ కూడా కార్యవర్గంలో సభ్యుడుగా వుంటారు.

కార్యవర్గానికి ప్రత్యేక ఆహ్వానితులు : శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, శ్రీ మీర్‌ఖాసిం, శ్రీ విలియమ్ సన్ సంగ్మా, శ్రీ కె. హెచ్. పాటిల్, శ్రీ కార్తిక్ ఓరాన్, శ్రీ పాలేంద్రదేబాయ్.

విలేకరుల ప్రశ్నలకు శ్రీ బ్రహ్మానంద రెడ్డి సమాధానం చెబుతూ ప్రదేశ్ ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయడంలోను ఎ.ఐ.సి.సి. ప్రతినిధులను నియమించడంలోను తాము నిమగ్నులై వున్నందున కార్యవర్గంలో సభ్యులను నామినేట్ చేయడం అవసరమైందని పేర్కొన్నారు.

ప్రధాన కార్యదర్శులను నియమించడం గురించి విలేకరులు అడుగగా ఒక ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి.వి. రాజు కొనసాగుతారని బహుశా ముగ్గురో నలుగురో ప్రధాన కార్యదర్శులుంటారనీ కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు

కార్యవర్గంలో చేరవలసిందిగా శ్రీ సిద్ధార్థ శంకర్ రేను, శ్రీ కరణ్ సింగ్‌ను శ్రీ రెడ్డి ఆహ్వానించారు కాని వారిరువురు అంగీకరించలేదు.

కార్యవర్గానికి నామినేట్ చేసిన ఎనుగురి పేర్లను శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేకరుల సమావేశంలో ప్రకటిస్తూ రాబోయే రోజులలో మరో ఇద్దరి పేర్లను ప్రకటిస్తామని అన్నారు.

కొత్తగా ఏర్పడిన కాంగ్రెసు కార్యవర్గం రేపు సాయంత్రం ఇక్కడి మొదటి సమావేశం జరుపుతుందని శ్రీ రెడ్డి ప్రకటించారు.

పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం సమావేశాలు

10 రాష్ట్రాలకు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించడం కోసం కాంగ్రెసు పార్టి కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 15 వ తేదీనుంచి సమావేశం జరుపుతుంది.

పార్టి అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిపత్రికలకు తెలియజేస్తూ, అప్పటికి పార్టి కేంద్ర పార్లమెంటరీ బోర్డు కూడా ఏర్పాటవుతుందని అన్నారు పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఎ.ఐ.సి.సి.లో ఎన్నికైన ఎనుగురు సభ్యులు కలసి కేంద్ర ఎన్నికల సంఘంగా ఏర్పాటవుతారు.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

నక్సలైట్లలో మార్పు

"అధికారం తుపాకి గొట్టంలో నుంచి వస్తుంది" అన్నది కీర్తిశేషుడు మావో సే టుంగ్ సూక్తులలో ఒకటి.

"చైనా అధ్యక్షుడే మాకు అధ్యక్షుడు" అని ప్రకటించడం ద్వారా మన దేశంలోని నక్సలైట్ ఉద్యమకారులు పైన పేర్కొన్న మావో సూక్తినే తమ నినాదంగా స్వీకరించారు.

వారి ఉద్యమం సరిగా పదేళ్ళనాడు పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్‌బరీ జిల్లాలో ప్రారంభమైంది అక్కడనుంచి అది ఆంధ్రప్రదేశ్‌వంటి మరికొన్ని రాష్ట్రాలలోని చెదురుమదురు ప్రాంతాలకుకూడా ప్రాకింది. మార్క్సిస్ట్—లెనినిస్టులుగా తమ్ము తాము అభివర్ణించుకున్న ఎందరో యువకులు, యువతులు ఆయుధాలు ధరించి అడవులలో, కొండలలో తలదాచుకుంటూ, గెరిల్లాపోరాటం సాగించారు. 1967 నుంచి అయిదారేళ్ళపాటు వారి ఉద్యమం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక పెద్ద బెడదగా పరిణమించింది.

నక్సలైట్ ఉద్యమంలో చేరినవారు ఉన్నతాదర్శ ప్రేరితు లనడంలో సందేహం లేదు మన దేశంలోని ఆర్థిక వ్యత్యాసాల పట, అన్యాయాలపట్ల, అత్యధిక సంఖ్యాకులు అనుభవిస్తున్న దుర్భర దారిద్ర్యంపట్ల, ముఖ్యంగా గిరిజనులవంటి అమాయక ప్రజలను దోచుకొనడానికి అవకాశ మిస్తున్న ఆర్థిక, రాజకీయ వ్యవస్థపట్ల అసహనంతోనే, అసహ్యంతోనే వారు తీవ్రమైన అతివాదాన్ని చేపట్టారనడంలో కూడా సందేహం లేదు.

అయినా, నక్సలైట్లు సాగించిన హింసా, దౌర్జన్యకాండను ఏ ప్రభుత్వం సహించలేదు, సహించరాదు కూడా. కనుకనే ఆ ఉద్యమాన్ని అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు గైకొన్నాయి. దీనికి తోడు నక్సలైట్ ఉద్యమంలోనే ఎన్నో వర్గాలు బయలుదేరాయి. వివిధ నాయకుల క్రింద ఆ ఉద్యమం ముక్కముక్కలుగా చీలిపోయింది. దీనివల్ల కూడా ఆ ఉద్యమం బలహీనపడింది.

ఈ పరిస్థితిలో నక్సలైట్లలో కొన్ని వర్గాలకు చెందినవారి వైఖరిలో మార్పు రావడం ఎంతైనా హర్షించదగు విషయం. కేంద్రంలో ప్రభుత్వం మారడం, రాజకీయ ఖయిదీలను విడిచిపెట్టడమే తమ అభిమతమని జనతా ప్రభుత్వ నాయకులు ప్రకటిస్తూ వుండడం నక్సలైట్లలో మార్పుకు దోహదం చేసి వుంటుందని భావించవచ్చు. హింసామార్గాన్ని త్యజించడానికి, పార్లమెంటరీ పద్ధతులను అవలంబించడానికి, ఎన్నికలలో పాల్గొనడానికి తాము ఉత్సహిస్తున్నట్లు నక్సలైట్ నాయకులు శ్రీ సత్యనారాయణసింగ్, శ్రీ కానూసన్యాల్, శ్రీ జంగల్ సంతాల్ మొదలైనవారు ప్రకటిస్తున్నారు. యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న శ్రీ నాగభూషణం పట్నాయక్ కూడా తాము హింసారాధకులము కామని ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇది హర్షించదగు పరిణామం. ఈ విధంగా వైఖరి మార్చుకొన్న నాయకులు ఏవో కొన్ని నక్సలైట్ వర్గాలకే నాయకులై వుండవచ్చు. మరికొన్నివర్గాలు వీరిని నిరసిస్తూ, హింసాత్మక విప్లవమే శరణ్యమని ఇప్పటికీ నమ్ముతూవుండవచ్చు. అయినప్పటికి — కొన్ని ముఖ్యవర్గాలలోనే ఈ మార్పు వచ్చినప్పటికి — అది హర్షించదగిందే.

అయితే, ఈ నక్సలైట్ నాయకులు తాము ఎన్నికలలో పాల్గొనడానికి వీలుగా తమవారి నందరిని విడిచిపెట్టాలని కోరుతున్నారు. నిర్దిష్టమైన అభియోగాలు చేయకుండా, విచారణ కూడా జరపకుండా కేవలం నక్సలైట్ అభిమానులనో, సభ్యులనో పేరుపెట్టి నిర్బంధంలో వుంచినవారందరిని విడుదల చేయడం సమర్థనీయమే. ఆ విధంగా తక్షణమే జరగగలదనే ఆశించాలి.

*** నిత్య సత్యాలు ***

పత్రికలు లేని ప్రభుత్వం కావాలా? ప్రభుత్వం లేకుండా పత్రికలు కావాలా? అని ఎవరైనా నన్ను అడిగితే ఒక్క క్షణమైనా సంకోచించకుండా నేను రెండవదే కోరుకుంటాను. —జెఫర్‌సన్

ముగ్గురు పాక్ బ్రిగేడీర్ల రాజీనామా

ఇస్లామాబాద్, మే 13 — పాకిస్తాన్ శ్రీ భుట్టోకు వ్యతిరేకంగా జరుగుతున్న రాజకీయ ఆందోళనలను అణచివేయడానికై సైన్యాన్ని వినియోగించడం పట్ల విరక్తగా ముగ్గురు బ్రిగేడియర్లు రాజీనామా చేశారు.

గడచిన 20రోజులుగా సైనిక శాసనంలో వున్న లాహోర్‌లో యీ ముగ్గురు బ్రిగేడియర్లు తమ దళాలతోపాటు వున్నారు. వీరిని కోర్టుమార్షల్‌లో విచారించడానికి రావల్పిండిలోని సైనిక ప్రధాన కార్యాలయానికి తీసుకువెళ్ళారని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

రాజకీయ ప్రదర్శనలను అణచివేయడానికై సైన్యాన్ని ఉపయోగించడంపట్ల సైనిక దళాలలో అశాంతి కనబడుతున్న వార్తల దృష్ట్యా ఈ రాజీనామాలకు ప్రాముఖ్యతగలదని పరిశీలకులు అంటున్నారు

ఇస్లామాబాద్, రావల్పిండిలో నిషేధాజ్ఞలు అమలు

ఇస్లామాబాద్, రావల్పిండి లో ఊరేగింపులు, బహిరంగ సభలపై నిషేధాజ్ఞలను విధించినట్లు పాకిస్తాన్ రేడియో ప్రచారం చేసింది.

మే 20 వ తేదీవరకు ఈ ఆదేశాలు అమలులో వుంటాయని పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాల శాఖ ప్రకటించింది.

కరాచీలో సైనికుల కాల్పులలో ఒకని మృతి

సైనిక శాసనం అమలులో వున్న కరాచీలో సైనికులు జరిపిన రెండు కాల్పులలో కనీసం ఒకవ్యక్తి మరణించినట్లు, మరొక వ్యక్తి గాయపడినట్లు విన్న అధికారికంగా ప్రకటించారు.

కొందరు చుట్టుముట్టినప్పుడు వదలాన్ని అమలు జరుపుతున్న దళాలు ఆత్మరక్షణకై కాల్పులు జరిపినట్లు అధికార ప్రతినిధి తెలిపారు.

భుట్టో ఆశాభావం

ప్రతిపక్షంతో తాము జరపదలచిన చర్చలు ఇంకా ప్రారంభం కాకపోయినప్పటికీ పాకిస్తాన్ రాజకీయ సంక్షోభానికి ఒక పరిష్కారం లభించగలదనే తాను ఆశాభావంతో వున్నట్టు ప్రధాని శ్రీ భుట్టో నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

చర్చలకై తాముచేసిన ప్రతిపాదనలపై ఇంతవరకు ప్రతిపక్షాలనుంచి సమాధానం అందలేదనీ, వారి సమాధానం పైననే అంతా ఆధారపడివున్నదని శ్రీ భుట్టో పేర్కొన్నారు. చర్చల విషయంలో తాము స్పష్టమైన ప్రతిపాదనలను చేయలేదని కూడా శ్రీ భుట్టో పేర్కొన్నారు.

"లోక్‌పాల్" వ్యవస్థ దేనికి? దాని లక్ష్యాలేమిటి?

(నిన్నటి సంచిక తరువాయి)

కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్టు కింద అనేక కమిషన్‌లను లోగడ నియమించడం జరిగింది. ఉదాహరణకు, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌పై దాస్ కమిషన్ దర్యాప్తు జరిపింది. ఇందువల్ల మంత్రి బాధ్యతలకు భంగం కలుగుతుందని అప్పటిలో ఎవ్వరూ భావించలేదు.

న్యాయవ్యవస్థ విధులలో కూడా లోక్‌పాల్ జోక్యం చేసుకోగలదన్న వాదంలో కూడా పస లేదు. లోక్‌పాల్ ప్రధానబాధ్యతలు దర్యాప్తు జరపడం, నివేదించడం. కొన్ని సందర్భాలలో ఆ యా అధికారుల వ్యవహారాలను బహిర్గతం చేయడం తప్ప పరిపాలనా వ్యవస్థను వెనక్కి తిప్పడం కాదు.

ఒక న్యాయ పరిధ్యక్షర్త వలె తీర్పు చెప్పడం లోక్‌పాల్ బాధ్యత కాదు. పరిపాలనా వ్యవస్థలోని లోపాలను గురించి దర్యాప్తు జరపడం అతడి కర్తవ్యం. కోర్టులు జోక్యం చేసుకోలేని కొన్ని సందర్భాలలో లోక్‌పాల్ జోక్యంచేసుకునే అవకాశం వుంది. ఉదాహరణకు, సమానత్వం అనే ప్రాథమిక స్వత్వాన్ని తీసుకోండి ఎవ్వరి పట్ల వివక్షణ చూపకూడదని, అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగం నిర్దేశించింది.

తన పౌరులకు సమానావకాశాలివ్వడమనేది ప్రతిపత్తి సమాజం లక్షణం. మన దేశంలో కుల, మత, లింగాది విభేదాలవల్ల ఈ సమానత్వ సిద్ధాంతానికి భంగం కలుగకుండా మన రాజ్యాంగం హామీ నిచ్చింది. యూనివర్సిటీలు, అనుపత్రులు, ఖాళీయం చేయబడిన బ్యాంకులు మరి కొన్ని పట్టి బద్ధమైన కార్పొరేషన్ల లో వివక్షణను కొరుడు కొలగిందటప్పు జరిగా ఇలాంటి చోట్లనే లోక్‌పాల్ జోక్యం చేసుకో గలుగుతాడు.

భవిష్యత్తులో చేసే శాసనాలలో ప్రాథమిక స్వత్వాలకు భంగంకలగకుండా చూసేటట్టు అవకాశాలు కల్పించాలి.

"నిరంకుశాధికారాలు వుండవు"

పోతే, లోక్‌పాల్ తనను అడిగేవారు లేకుండా ప్రవర్తించే నిరంకుశ ఉత్కర్షవర్తికాదు. అతడు తన పరిమితులను అధిగమిస్తే అతడిని సుప్రీం కోర్టు పర్యవేక్షణాధికారం కింద వుంచవచ్చు. ఈ విషయంలో ఏదైనా సందేహంవుంటే, ఈ మేరకు ఒక నిబంధనను ఇందుకు పంబంధించిన శాసనంలో చేర్చవచ్చు

రెండు బాధ్యతలు

లోక్‌పాల్ అక్రమాలు జరిగిన తరువాత పరిశీలించేవాడు మాత్రమే కాదు. వాటిని నిరోధించేవాడు కూడా. బాధితుడైన పౌరునికి అయిన దానికి ముక్తి కల్పించడమే కాదు. పరిపాలకులు తమ నిర్ణయాలను తీసుకోవడంలో మరింత జాగ్రత్త తీసుకోవడంలో అయన శ్రద్ధతీసుకుంటాడు లోక్‌పాల్ పరిపాలనలోని ఎన్ని అక్రమాలను, ఎన్ని లోపాలను తొలగిస్తే, ఆ మేరకు పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది: లోక్‌పాల్ "ఇనేడ్"

శ్రీ

ఎస్. జె సౌరాబ్జీ

(అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా)

కూడా పెరుగుతుంది. అప్పుడు పరిపాలనపట్ల ప్రజలకు విశ్వాసం కలుగుతుంది,

ఒక రాజ్య సందర్భంలో ఒక పౌరునికి సహాయం అరక్కపోయినా, ఒక స్వతంత్రుడైన అధికారి తన ప్రియాదు గురించి దర్యాప్తు జరిపాడన్న సంతృప్తి ఆ ప్రియాదికి కలుగుతుంది.

కొన్ని పరిపాలనా సంబంధమైన చర్యలకు కారణాలను ప్రజలు తెలుసుకొనక పోవడం వల్లనే హెచ్చు ప్రియాదులు వస్తున్నాయి. ఆయా చర్యలకు, నిర్ణయాలకు సరైన కారణాలను తెలియజేసినప్పుడు ప్రియాదీలకు సంతృప్తి కలుగుతుందని "అంబుడ్స్‌మన్"కనుగొన్నారు.

ప్రజాసంబంధాలలో పాత్ర

కాగా, లోక్‌పాల్‌కు ప్రజా సంబంధాలలో సమరం ముఖ్యమైన పాత్ర కలదు. పరిపాలకులకు, ప్రజలకు మధ్య పరస్పరవిశ్వాసం లేకపోతే అది సత్పరిపాలనకు దోహదంచేయదు. ఈ పరిస్థితి ఏర్పడకుండా లోక్‌పాల్ చేయగలడు.

ఈ లోక్‌పాల్ ఏదైనా పథకంకావడం కానీ లేదా పథకం దాన్ని అమలుపరచేవారిపై హెచ్చుగా ఆధారపడివుంటుంది. ఈ పదవిలో నియుక్తులయ్యేవాడు స్వతంత్ర దృక్పథానికి, నిష్పాక్షికత్వానికి పేరెన్నికగన్నవాడు అయివుండాలి. కాగా, ఈ పదవిలో చిత్తుకుగా రాజకీయాలలో పాల్గొనే వ్యక్తిని నియమించవలసేది నుస్పష్టం. ఎందువల్లనంటే, మన ప్రాచీన సూక్తి ప్రకారం న్యాయంచేయడమేకాదు, న్యాయం జరుగుచున్నట్టు కనపించాలి కూడా.

లోక్‌పాల్ అర్హతలు

లోక్‌పాలుగా నియమించబడే వ్యక్తికి ఎలాంటి అర్హతలు లోగడ పార్లమెంటులో ప్రవేశపెట్టిన రెండు బిల్లులలోను నిర్దేశించడం జరగలేదు. తన విధి నిర్వహణలో లోక్‌పాల్ న్యాయశాస్త్రానికి సంబంధించిన అంశాలతో సంయోగం వ్యవహరించవలసి వుంటుంది. ఈ పదవిలో నియమించబడే వ్యక్తి తప్పనిసరిగా ప్రాక్టీసుచేస్తున్న న్యాయవాది కావాలని లేకపోయినా, అతడికి తప్పక న్యాయశాస్త్రంతో కొంత పరిచయం వుండాలి. న్యాయాధికారులు, హైకోర్టు జడ్జీలు, సుప్రీంకోర్టు జడ్జీలు పదవులకు రాష్ట్రపతి నిర్దేశ్యమైనట్లు నియమిస్తారో అట్టివారినే ఈ పదవికి సంయోగం నియమించాలి.

మన దేశంలో ఎక్కడ వంతులైన, అత్యంతగౌరవ పీఠములైన ప్రముఖులలో ఒకరైన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇటీవల ఢిల్లీ ఉద్దేశించి చేసిన ఒక రేడియో ప్రసంగంలో స్వతంత్రభారతదేశాలతో లోక్‌పాల్ నియామకం తాను ఈ కొత్త ప్రభుత్వం నుంచి ఆశించే మొదటి విషయమని పేర్కొన్నారు.

ఈ విషయంలో భారతప్రజలు చాలాకాలం నుంచి ఎదురు చూస్తున్నారు మరి ఎట్టి డాబ్యం లేకుండా ఈ విషయంలో ప్రభుత్వం సత్వరం చర్య తీసుకోగలదని ప్రజలు ఆశిస్తున్నారు. అందువల్ల మన ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠం కాగలదు: మన రాజకీయ జీవితం పరిశుద్ధం కాగలదు.

చిత్రసీమ

"చిలకమ్మ చెప్పింది"

గోపీకృష్ణ ఇంటర్‌నేషనల్ బ్యానరు క్రింద చేగొండి హరిబాబు సమర్పణలో చదలవాడ గోపీ నిర్మించిన "చిలకమ్మ చెప్పింది" చిత్రం పూర్తయింది. ఈ చిత్రానికి సంబంధించిన చివరి షెడ్యూలు ఏప్రిల్ 10నుంచి 25 వరకు పదిహేను రోజులపాటు పాల్గొల్లలోను, అక్కుట్టు ప్రక్కల గ్రామాలలోను జరిగింది. ఈ షెడ్యూలులో ఈ చిత్రంలోని ముఖ్య నటీనటులు శ్రీ ప్రభు,

"చిలకమ్మ చెప్పింది" లో రజనీకాంత్

సంగీత, నారాయణరావు, రజనీకాంత్, లక్ష్మీకాంత్, పి. ఎల్. నారాయణ, సీతాంత ముప్పగువారు పాల్గొన్నారు.

ప్రముఖ దర్శకుడు బాలచందర్ పర్యవేక్షణలో ఆయన దగ్గర పలుసంవత్సరాలుగా దర్శకత్వపు కాలలో సహాయకుడుగా వుంటున్న ఈరంకి శర్మ దర్శకత్వంలో 'చిలకమ్మ చెప్పింది' చిత్రం అన్ని తరగతుల ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించగలదు. రీరికార్డింగ్, మిక్సింగ్ కార్యక్రమాలను ముగించుకొని త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రానికి గణేశ్‌పాత్రో మాటలు, ఎం. ఎస్ విశ్వనాథ్ సంగీతం, జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న లోకనాథ్ ఛాయాగ్రహణం "ఎస్పెట్స్".

—మిక్కిలినేని జగదీష్‌బాబు

పత్రికలు-వ్యక్తులు

జెడ్. ఏ. భుట్టో

ప్రస్తుతం పాకిస్తాన్‌లో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పాక్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో ఇట్టి సంక్షోభాలను తనకు పూర్వం పాక్ అధినేతలుగా వున్న అయూబ్ ఖాన్, యాహ్యా ఖాన్‌లకు కూడా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కల్పించకనోలేదు. దాదాపు పాక్ రాజకీయ వేత్తలందరు కుటిల రాజనీతిలో ఇటాలియన్ రాజనీతిజ్ఞుడు మాకియవెలీని మించిన వారే. వారందరిని మించినవాడు నేటి పాక్ ప్రధాని భుట్టో.



పాకిస్తాన్‌లోని సింధు రాష్ట్రంలో సంపన్నుల కుటుంబంలో శ్రీ భుట్టో జన్మించాడు. నల్లటిమేని ఛాయ కలిగిన ఈ సింధు ప్రాంతంలో అయనకు కొన్ని వేల ఎకరాల భూమివుంది.

శ్రీ భుట్టోకు అంతర్జాతీయడిగ్రీలు వున్నాయి — కాలిఫోర్నియా యూనివర్సిటీ నుంచి రాజకీయశాస్త్రంలో డిగ్రీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీనుంచి అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో ఎమ్. ఏ. డిగ్రీ. లండన్‌లో బారిస్టర్ పట్టా... బ్రిటన్‌లో సౌథాంప్టన్ యూనివర్సిటీలో అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో అధ్యాపకుడుగా పనిచేసిన భుట్టో పాకిస్తాన్ వచ్చి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీసు చేశాడు.

ఇదే సమయంలో 1958 అక్టోబరులో జనరల్ అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ నియంత అయినాడు. అక్కడితో శ్రీ భుట్టో రాజకీయ రంగంలో ఎదిగి అయింది. అయన భుట్టోను తన మంత్రివర్గంలో వాణిజ్య మంత్రిగా నియమించాడు. ఆ తర్వాత భుట్టో పరిశ్రమల మంత్రి

పరిశ్రమల మంత్రిగా వున్న అయనకు ఆ నాటి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మదాలీ రంబ విదేశాలలో విశేషమైన ప్రచారం లభించింది

మహమ్మదాలీ మరణించగానే భుట్టో విదేశాంగ మంత్రి పదవిని స్వీకరించాడు. "సీటో", "సెంటో"లలో సభ్య రాజ్యంగా వుంటూనే పాకిస్తాన్‌ను చైనాతో దగ్గరిమిత్రి కల్పించినవాడు భుట్టో. అయూబ్‌కు ఇష్టంలేకపోయినా, "అత్త సొమ్ము అల్లుడు దానంచేసినట్లు" "అజాద్ కాశ్మీర్"లోని కొంతభాగాన్ని చైనాకు కట్టబెట్టినవాడు భుట్టో.

అయితే 1966 జనవరిలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన తాష్కెంట్ ఒప్పందంపై అయూబ్‌తో విభేదించి మంత్రివర్గంనుంచి వైదొలగిన భుట్టో అక్కడినుంచి అయూబ్‌కు వ్యతిరేకంగా ప్రచారం సాగించాడు. అయూబ్‌కు, భుట్టోకు మధ్య వ్యక్తిగతంగా పాకిస్తాన్‌లో ప్రదర్శనలు జరిపించాడు. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీని స్థాపించిన భుట్టో కొంతకాలం జైలులో వున్నాడు.

1969 డిసెంబరులో జరిగిన నాలుగో జనరల్ అసెంబ్లీ ఎన్నికలలో పశ్చిమ పాకిస్తాన్‌లో అఖండ విజయం సాధించిన భుట్టో యాహ్యాఖాన్ పతనానంతరం 1972లో పాకిస్తాన్ ప్రధాని పదవిని స్వీకరించాడు.

—తుర్లపాటి

జన వాక్యం

ఎన్యూమరేషన్ పద్ధతిలో కొన్ని లోపాలు

విజయవాడ పట్టణంలో కుటుంబ సభ్యుల లెక్కింపు పేరరణ మే నెల 12 నుంచి ప్రారంభమైనది. కొన్ని మౌలికమైన లోపాలను పరిష్కరించకుండానే ఈ ఎన్యూమరేషన్‌ను నిర్వహిస్తున్నారు. సభ్యుల కుటుంబ సంఖ్యలో నిమిత్తం లేకుండా కేవలం అదాయ ప్రాతిపదికపై వార్డుల గ్రూపులనిర్వయం. అగ్రగ్రూపులకు నివియోగవస్తువుల ప్రమాణం(కోటా) నిర్ణయం—దీనివల్ల ఒకానికి ఒకే కుటుంబంలో కేవలం బాధ్యతలేన్నవారి అదాయం మాత్రం అధికం అయిన మాత్రాన వారిని అధిక కోటాల గ్రూపులో చేర్చడం, అదే అధిక సంఖ్యలో పిల్లలున్న కుటుంబము అల్పాదాయవర్గానికి చెందినదైనప్పటికీ కడపటి గ్రూపులో చేర్చబడిన ఫలితంగా అత్యల్పకోటాలకు మాత్రమే నోచుకోవడం జరుగుతున్నది. దీనివల్ల నిత్యావసర వస్తువులను నియంత్రిత దరలకు అందించాలన్న సంకల్పం ఎమర్జెన్సీ తరువాతి పరుగు స్థాయి ప్రజాసంక్షేమ లక్ష్యాన్ని నుద్దేశించదూహించిందో వారికి ఉపయోగపడటం లేదు.

పై వ్యత్యస్థితి కారణంగా పిపరీతమైన అన్యమార్గాల అన్వేషణకు అన్ని తరగతులకు చెందిన అదాయ వర్గాలవారు పాల్పడుతున్నారు. సంఖ్య ఎక్కువ కాకపోయినా అయినట్లు చెప్పడం, అదాయం అంతేకపోయినా అధిక ప్రయోజనపు గ్రూపు కోసం అదాయం ఎక్కువ చేసి చెప్పడం—ఇలాంటివి.

తీర్థానికి తీర్థం, ప్రసాదానికి ప్రసాదం అన్న తంతుగా సాగుతున్న ఈ ఎన్యుమరేషన్ (మినీ జనాభా లెక్కన్నేకరణ అనవచ్చు)ను మరింత ప్రయోజనకరంగా, ప్రభావ జనకంగా నిర్వహించేందుకు—జనాభా లెక్కలతోనూ అదాయం ఎన్ని విభాగాలవారితోనూ సమన్వయ పూర్వకమైన ఒకసమిష్టి ఎత్తకాన్నిరూపొందించి ఈ మూడు పథకాలవారూ ఒకే పర్యాయం ప్రతి యింటిని, కుటుంబాన్ని దర్శించి లెక్కలు సేకరించితే కనీసం ఇప్పటికన్న మరింత విస్తృతమైన వివరాలతో కూడిన లెక్కలు తేలగలవని పిస్తున్నది. ఇప్పుడు ఒక్క సివిల్ సప్లయిస్ శాఖ ఎప్పరదినయంత్రాంగాన్నే ఈ మూడు శాఖల సమిష్టి సమన్వయ కార్యక్రమంగా రూపొందించవలసి మరింత ప్రయోజనకర ఫలితాలను సాధించవచ్చునుకదా!

పి. వి. రామశర్మ, విజయవాడ

విజయవాడ-గుంటూరు మధ్య టెలివిజన్ కేంద్రం

విజయవాడ పట్టణం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన వ్యాపార కేంద్రం. ఈ పట్టణ పరిసరాలలోనే కృష్ణా, ఉభయగోదావరి కృష్ణా, గుంటూరు జిల్లాల కేంద్రం అధికంగా ఎర్రగా లోగల ఒక రేడియో ప్రసంగంలో స్వతంత్రభారత కాలాలతో లోక్‌పాల్ నియామకం తాను ఈ కొత్త ప్రభుత్వం నుంచి ఆశించే మొదటి విషయమని పేర్కొన్నారు.

ఈ విషయంలో భారతప్రజలు చాలాకాలం నుంచి ఎదురు చూస్తున్నారు మరి ఎట్ట డాబ్యం లేకుండా ఈ విషయంలో ప్రభుత్వం సత్వరం చర్య తీసుకోగలదని ప్రజలు ఆశిస్తున్నారు. అందువల్ల మన ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠం కాగలదు: మన రాజకీయ జీవితం పరిశుద్ధం కాగలదు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ రెడ్డి ఎన్నికపై శ్రీ ఖాడిల్కర్ విమర్శ

బొంబాయి, మే 12— కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికపై కేంద్ర మాజీ కార్మిక మంత్రి శ్రీ అర్ కె ఖాడిల్కర్ నేడు బహిరంగా విమర్శించడంతో కాంగ్రెసు పార్టీలో అంతరంగిక పోరాటం తిరిగి ప్రదర్శితమయ్యింది.

లోక్‌సభ ఎన్నికలలో పార్టీ పొందిన పరాజయంపై చర్చకు ఏర్పాటైన మహారాష్ట్ర, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల శిబిరంలో శ్రీ ఖాడిల్కర్ మాట్లాడుతూ, శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఎన్నిక, చిన్నా భిన్నమైన పార్టీ ప్రతిష్ఠను ఏ మాత్రం పునర్నిర్మించలేదని అంటూ కాంగ్రెసు పార్టీ ఇక నుంచైనా ముక్త రాజకీయాలకు దూరంగా వుండడం అవసరమని సూచించాడు.

వచ్చే రెండు సంవత్సరాలలో, కాంగ్రెసు కేంద్రంలో తిరిగి అధికారాన్ని సాధించలేదని శ్రీ ఖాడిల్కర్ విమర్శించగా కాంగ్రెస్ శిబిరంలో తిరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.

కాంగ్రెసు అధ్యక్షుడిపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయవద్దని పలువురు కాంగ్రెసు నాయకులు శ్రీ ఖాడిల్కర్‌కు విజ్ఞప్తి చేశారు. అయన దానికి అంగీకరించకుండా ప్రసంగాన్ని కొనసాగించగా సభలో సిగ్గు సిగ్గు అని కేకలువేశారు.

పార్టీ మేనిఫెస్టోలోని అంశాలు కుమారి వరోడ్ భూమార్టే లేదని విలేకరి శ్రీ ఖాడిల్కర్‌ను కూర్చోవాలని అదేశించాలని సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టిడ్కేను కోరారు.

సమావేశంలో జరిగిన అల్లరివల్ల శ్రీ ఖాడిల్కర్ చెప్పిన మాటలలో అధిక భాగం వినపడలేదు.

అధ్యక్షుడు శ్రీ టిడ్కే ప్రసంగిస్తూ అత్యయిక స్థితి, అత్యాచార కారణంగా కాంగ్రెసు ఓడిపోయిందనీ, ఈ అత్యాచారాలకు కాంగ్రెసు ప్రజలకు క్షమాపణ చెప్పుకుందనీ అన్నారు

అత్యయిక స్థితిని గురించి శ్రీ ఖాడిల్కర్ చేసిన విమర్శను మాజీ ఎం.పి శ్రీ పుదకట్టి తమ ప్రసంగంలో ప్రస్తావించి దేశంలో ఏ చిన్న అభివృద్ధి కార్యక్రమం జరిగినా అది శ్రీమతి గాంధీగారి తరపున పార్లమెంటు సెంట్రల్ హాలులో శ్రీ ఖాడిల్కర్ చెప్పిన విషయాన్ని గుర్తుకు తెచ్చారు.

శ్రీమతి జె. జె. సింగ్ రాజీనామా

రాంచీ, మే 13—కాంగ్రెస్ ఎం. పి. కేంద్రంలో మాజీ ఉపమంత్రి శ్రీమతి జెవనానా జైపాల్‌సింగ్ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా ఇచ్చారు.

నిన్న ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో అయన ప్రసంగిస్తూ, జమ్మూ—కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం భవిష్యత్‌ను వచ్చే ఎన్నికలు నిర్ణయిస్తాయని అన్నారు.

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు

జనతా, మార్క్సిస్టులమధ్య అంగీకారం కుదరని స్థితి

కలకత్తా, మే 13— పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో సీట్ల పంపకాలుగురించి జనతాపార్టీ, మార్క్సిస్టుల నాయకత్వంలోని ఎడమపక్ష ఫ్రంట్ మధ్య నిన్న జరిగిన మూడవ దఫా చర్చలు ఫలితాలను సాధించడంలో విఫలమయ్యాయి నిన్న రాత్రి చర్చలలో ఉభయపక్షాలు తమ వైఖరుల నుంచి తొలగడానికి నిరాకరించాయి.

45 నిమిషాల చర్చ అనంతరం మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబసు పత్రికలవారితో మాట్లాడుతూ ఉభయ పక్షాలమధ్య సీట్ల సర్దుబాటుపై చర్చలలో మరింత ముందుకు వెళ్ళడానికి అవకాశం లేదని చెప్పారు.

చర్చలు విచ్ఛిన్నమయ్యాయా అని ప్రశ్నించగా, ప్రస్తుత పరిస్థితి గురించి పార్టీ అగ్ర నాయకత్వానికి నివేదించడానికి ఉభయ పక్షాలు అంగీకరించినందువల్ల చర్చలు విచ్ఛిన్నమయ్యాయని చెప్పదలచుకోలేదని శ్రీ బసు అన్నారు.

కాగా పరిస్థితి గురించి వామపక్ష ఫ్రంట్, జనతాపార్టీల ఎన్నిక సంఘాలు చేర్చేడుగ చర్చలు జరుపుతాయి.

వామపక్ష ఫ్రంట్‌కు 90 సీట్లు కేటాయించాలన్న జనతాపార్టీ సూచన ఆమోదయోగ్యం కాదని శ్రీ బసు పేర్కొన్నారు.

ఒరిస్సాలో 147 స్థానాలకు జనతా ఫ్రంట్ పోటీ

భువనేశ్వర్, మే 13—ఒరిస్సా అసెంబ్లీలోని 147 స్థానాలకు జనతాపార్టీ, దాని మిత్రపక్షమైన పి. పి. ఎం లు పోటీ చేస్తాయని కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఒరిస్సా జనతాపార్టీ ఎన్నికల సంఘం చైర్మన్ కూడా అయిన శ్రీ పట్నాయక్ విలేకరులతో మాట్లాడుతూ ఉభయ పక్షాలు పి పి ఎం. నాలుగు స్థానాలు అడిగాయని, అయితే రెండు సీట్లు కేటాయించడానికి అంగీకరించామని, చెప్పారు. మిగిలిన 149 సీట్లకు జనతాపార్టీ అభ్యర్థులను నిర్ణయించామన్నారు.

బీహార్ జనతాపార్టీ నిర్ణయం

పాట్నా, మే 13— జనతాపార్టీలో విలీనానికి ముందు ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరినవారికి పార్టీ టికెట్లు ఇవ్వరాదని జనతాపార్టీ బీహార్ శాఖ ఎన్నికల సంఘం నిర్ణయించింది. కాంగ్రెసే కాక మిగిలిన పార్టీల నుంచి జనతాలో చేరినవారికి కూడా ఇది వర్తిస్తుంది.

లోక్‌సభ ఎన్నికలకు పూర్వం జనతాలో చేరిన వారికి టికెట్లు విషయంలో అనుకూలంగా వ్యవహరించడం జరుగుతుందని ఎన్నికల సంఘం పేర్కొంది.

కాశ్మీర్‌లో జనతాపార్టీ ఎన్నికల ప్రచారం

శ్రీనగర్, మే 13— అసెంబ్లీ ఎన్నికలలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుచేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ జనతాపార్టీ నాయకుడు మౌలానా మహ్మద్ సయీద్ మసూదీ తమ పార్టీ ఎన్నికల ప్రచారానికి రాష్ట్రంలో నాందీవాచకం పలికారు.

పార్టీ రాష్ట్ర శాఖ ఏర్పడిన తరువాత

ఇన్‌స్పెక్టర్ విక్రమ్

రచన : రామ్ వాయార్కర్

మనవాళ్లు పట్టుకొన్న

కాంగ్రెస్‌పార్టీ పటిష్టతకు శ్రీచవాన్ ఏకసూత్ర పథకం

బొంబాయి, మే 12 — ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకొనడం. పూర్తి కాలం పార్టీ పేరుకు అంకితం చేయడం ద్వారా కాంగ్రెస్‌పార్టీని పటిష్టం చేయడం కోసం లోక్‌సభలో కాంగ్రెస్ పక్షం నాయకుడుశ్రీ వై బి చవాన్ నేడు ఏకసూత్ర పథకం ఒకటి ప్రతిపాదించాడు.

మహారాష్ట్ర, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ శిబిరానికి ఆయన నేడు ప్రారంభోత్సవంచేశారు. ఇటీవలి లోక్ సభ ఎన్నికలలో పార్టీ ఓటమిదృష్ట్యా, పార్టీ భవిష్యత్ కార్యక్రమం గురించి చర్చించే నిమిత్తం ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు.

ఈ శిక్షణ శిబిరానికి ముఖ్యమంత్రి శ్రీవసంత్ దాదాపాటిల్. ఆయన మంత్రివర్గ సహచరులు, మహారాష్ట్ర, బొంబాయి పి. పి. సి అధ్యక్షులు, శ్రీ ఎస్. ఎం. టిర్కే, డాక్టర్ ఎం. ఆర్. వ్యాస్, శ్రీ వి. పి. నాయక్ శ్రీ కె. కె. షా, శ్రీ పి. కె. సావంత్, శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్‌లు హాజరయ్యారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ కూడా శిక్షణ శిబిరానికి హాజరయ్యారు అయితే ఆయన పత్రికలవారి గ్యాలరీలో కూర్చున్నారు.

థాయ్‌లెండ్‌కు చెందిన నేషనల్ డిఫెన్సుకాలెజి ప్రతినిధివర్గం న్యూఢిల్లీలో ప్రధాని మొరార్జీదేశాయ్‌ని కలుసుకున్నప్పటి దృశ్యం

ముఖ్యమంత్రులపై దర్యాప్తుకు కేంద్రప్రభుత్వానికి అధికారం

మంత్రి శ్రీ శాంతిభూషణ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 12— ప్రాథమిక అధికారాలు లభ్యమైన పక్షంలో అధికారంలో వున్న ముఖ్యమంత్రులపై అరోపణల విషయంలోకూడా దర్యాప్తు వంటివి నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి గలదని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ నేడిక్కడ స్పష్టపరిచారు.

కేంద్రంలో పూర్వంవున్న ప్రభుత్వం ఈ అంశాన్ని కూలంకషంగా పరిశీలించి ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి గల అధికారం తిరుగులేనిదన్న నిర్ణయానికి వచ్చిందని శ్రీ శాంతిభూషణ్ పేర్కొన్నారు. వాడు పంజాబ్‌లో శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆయనపైగల అరోపణలవిషయంలో దర్యాప్తుకు అప్పటి కేంద్ర ప్రభుత్వం దాస్ కమిషన్‌ను నియమించిన సందర్భాన్ని శ్రీ శాంతిభూషణ్ ఈ సందర్భంలో ఉదహరించారు.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ముఖ్యమంత్రులపైగల అరోపణల విషయంలో దర్యాప్తుకు సంఘాలను నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదంటూ కొంతమంది కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రకటనలమీ దృష్టిలో ఉంచుకొని శ్రీ శాంతిభూషణ్ ఈ స్పష్టీకరణ గావించినట్టు భావిస్తున్నారు.

రెండు బస్సులు ఢీకొని ఏడుగురి మృతి

రాక్‌కోట, మే 12— పెళ్ళివుందాన్ని తీసుకువెడుతున్న ప్రయాణీకుల బస్సు జామ్‌నగర్‌కు సుమారు 63 కిలోమీటర్ల దూరంలోవున్న వేఖటిడ్డి గ్రామం సమీపంలో రోడ్డు రవాణాసంస్థ బస్సుతో ఢీకొనడంవల్ల బస్సులో ప్రయాణం చేస్తున్న వారిలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు, మరి 45 మంది గాయపడినట్టు నేటి రాత్రి ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఈ దుర్ఘటన నేటిసాయంత్రం సుమారు 5-30 గంటలకు జరిగినట్టు ఆ వర్తమానంలో తెలియజేశారు.

మజీపాలి జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుడు శ్రీ ఎ. ఉమావత్ హెగ్డే కాంగ్రెసు నుంచి రాజీనామా ఇచ్చి జనతాపార్టీలో చేరినట్టు మజీపాల్ వార్త.

తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్ష పదవికి మూపనార్ రాజీనామా

మద్రాసు, మే 12— తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షపదవికి శ్రీ తెర్లు వ్యయ్య మూపనార్ రాజీనామా చేశారు.

ఆపెండ్లి ఎన్నికలలో పార్టీ టికెట్లకై రామనాథపురం జిల్లానుంచి వచ్చిన దరఖాస్తులను రాష్ట్రపార్టీ ఎన్నికల సంఘం నేడు పరిశీలిస్తున్న సందర్భంలో పార్టీలోని అసమ్మతి వర్గీయులు వ్యవహరించిన తీరు పట్ల నిరసనగా శ్రీ మూపనార్ రాజీనామా చేసినట్టు ఎన్నికల సంఘం సభ్యుడు శ్రీ చెల్లపాండ్యన్ చెప్పారు. రేపటి ఎన్నికల సంఘం సమావేశానికి తాను మరినట్లుగు ప్రత్యేక అహూతులను పిలవాలని నేటి సమావేశంలో అసమ్మతి వర్గీయుల తరపున కొందరు కోరారని. వీరి వైఖరికి శ్రీ మూపనార్ విసుగుచెంది, రాజీనామా ఇచ్చి ఎన్నికల సంఘం సమావేశాన్ని విడిచి వెళ్ళిపోయారని ఆయన చెప్పారు.

అసమ్మతివర్గీయుల ప్రవర్తనను తీవ్రమైన విషయంగా పార్టీ హైకమాండు భావించవలదని అసమ్మతివర్గీయులు పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని సృష్టిస్తున్నారని శ్రీ చెల్లపాండ్యన్ అన్నారు.

ఎన్నికల సంఘం సమావేశంనేటి అర్ధంతరంగా ముగిసిందని శ్రీ చెల్లపాండ్యన్ చెప్పాడు రేపటి సమావేశానికి తాను హాజరవలేనని శ్రీ సి సుబ్రహ్మణ్యం ప్రకటించినట్టుకూడా ఆయన తెలిపారు.

అన్నా డి ఎమ్. కె తో ఎన్నికల పొత్తుకు మూపనార్ రాజీనామాకు సంబంధం లేదని శ్రీ చెల్లపాండ్యన్ చెప్పారు.

ఉగ్రవాదుల పేరుతో పలువురి కాల్చివేత

కేంద్ర హోం మంత్రికి రాష్ట్ర జనతాపార్టీ నాయకుల ఫిర్యాదు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మే 12— ఆంధ్రప్రదేశ్‌లో అతివాద పార్టీలకు చెందిన 225 మందిని పోలీసులపై దాడి చేశారన్న సాకుతో కాల్చివేశారని, 200 మందిపై దొంగ కేసులు బనాయించారని, మరి 200 మందిని ఎదో ఒక నెపంతో జైళ్ళలో పెట్టారని జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీయుతులు గౌతు లచ్చన్న, వద్దే శోభనాద్రీశ్వరరావు డాక్టర్ యలమంచిలి శివాజీలు ఇటీవల కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు తెలియజేశారు.

రాష్ట్రంలో పరిస్థితి దుర్భరంగా వున్నదని, ప్రభుత్వం పలువురిపై దొంగ కేసులు బనాయించినదని, ఈ విషయాలు గురించి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరపాలని వారు హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను కోరారు.

అవినీతి ఆరోపణలకు త్వరలో సమాధానం

హోమ్ మంత్రికి పంపనున్నట్లు దేవరాజ్ అర్స్ వెల్లడి

బెంగుళూరు, మే 12— తనపై జరిగిన ఆరోపణల విషయంలో కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ వ్రాసిన లేఖకు "త్వరలో" తాను సమాధానం వ్రాయనున్నట్టు కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నేడిక్కడనిలేకరులకు చెప్పారు. శ్రీ అర్స్ ఢిల్లీ ఎ ఐ సి.సి. సమావేశాలకు హాజరై రాష్ట్ర రాజధానికి నేడు తిరిగి వచ్చారు.

ఈపారి ఢిల్లీలో తానున్నప్పుడు హోమ్ మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకోలేదని ఆయన చెప్పారు. అయితే ఇటీవలి ఢిల్లీ యాత్రలలో ఒకసారి మాత్రం తాను ఆయనను కలుసుకోవడం జరిగిందని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ అర్స్ వివరించాడు.

ఎ. ఐ. సి. సి. వివిధ పదవులకు ఎన్నికల విషయంలో తలెత్తిన వివాదం గురించి అడుగగా ఈ విషయమై రెండు ఆలోచనలు వ్యక్తమయ్యాయని, ఎన్నికలు జరగకుండా ఉంటే బాగుండేదని కొందరు అభిప్రాయపడగా, అంతరంగిక ప్రజాస్వామ్యం వుండడం ఆరోగ్యకరమైన సద్గతి అని మరికొందరు అభిప్రాయపడినట్టు శ్రీ అర్స్ చెప్పారు

పది పైసలకే ఔట్‌పేషెంట్‌గా చికిత్స

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశం

లక్నో, మే 12— ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్సకోసంవచ్చేఔట్ పేషంట్లనుంచి పది పైసలకంటె ఎక్కువ రుసుం వసూలు చెయ్యవద్దని కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్రాలలోని ఆరోగ్యకేంద్రాలను అదేశించినట్టు కేంద్రమంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ తెలియజేశారు.

కొన్ని రాష్ట్రాలలో ఈ రుసుమును పెంచినట్టు వచ్చిన సమాచారం మేరకు కేంద్ర ప్రభుత్వం ఈ అదేశాన్ని జారీ చేసింది

అత్యయిక పరిస్థితిలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలవల్ల ప్రాణాలు కోల్పోయిన వారి వారసులకు నష్టపరిహారం గురించి అడుగగా శస్త్రచికిత్సవల్లనే మరణం సంభవించినట్లు నిరూపణ చేస్తే బాగుంటదని, ఎప్పుడు జరిగింది రుజువుచేయవలసి వస్తుందో తెలియదని శ్రీరాజ్‌నారాయణ్ చెప్పాడు. నష్టపరిహారాలు చెల్లించడంలో తమ శాఖ ఏమాత్రం ఆలస్యం చేయదని ఆయన అన్నాడు.

'సంక్షోభదశలో కాంగ్రెస్‌కు రాజీనామాలు దురదృష్టకరం'

—శ్రీ బిపిన్‌పాల్‌దాస్ వ్యాఖ్య

గౌహతి, మే 12— కాంగ్రెసు పార్టీ సంక్షోభంలో వున్న ప్రస్తుత తరుణంలో పార్టీనుంచి కొందరు కీలక సభ్యులు రాజీనామా చేయడం దురదృష్టకరమని అది హేయమయిన చర్య అని రాజ్యసభలో కాంగ్రెసు పార్టీ చీఫ్ విప్ శ్రీ బిపిన్‌పాల్ దాస్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

శ్రీ దాసు ఒక పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ, స్థానిక సమస్యల పట్ల అసంతృప్తి చెందిన కొందరు కీలక సభ్యులు పార్టీనుంచి రాజీనామాచేశారని అన్నారు ఈ సమస్యలను ప్రజాస్వామ్య పద్ధతిద్వారా అంతర్గతంగానే పరిష్కరించుకోవచ్చునని ఆయన వెల్లడించారు

కాంగ్రెస్ కీలక సభ్యుల రాజీనామావల్ల ఏర్పడిన పరిస్థితిని అంచనా వేయడానికై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ బిపిన్‌పాల్ దాస్‌ను ఇక్కడకు పంపించాడు.

శ్రీ చరణ్‌సింగ్‌తో రఘురామయ్య సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ మే 12— కేంద్రమాజీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు ఇక్కడ హోమ్ మంత్రి శ్రీచరణ్ సింగ్‌ను కలుసుకున్నారు. శ్రీ చరణ్ సింగ్‌తో తన సమావేశంలో ప్రత్యేకత ఏమి లేదని ఆయన ఆంధ్రజ్యోతి ప్రతినిధికి తెలియజేశారు.

శ్రీ రఘురామయ్య నేడు ఇతర జనతా పార్టీ నాయకులను కూడా కలుసుకున్నారు. లోక్‌సభలోని కాంగ్రెస్ సభ్యులను చేర్చుకోగలమని జనతా పార్టీ బాహాటంగా చెప్పకపోయినప్పటికీ ఇటీవలి ఎన్నికలలో దక్షిణాదిలో హస్తి పరాజయం పొందిన జనతా పార్టీకి సంపూర్ణ జాతీయ స్వరూపాన్ని ఇచ్చే నిమిత్తం దక్షిణాది నుంచి ఎక్కువమందిని జనతాపార్టీలో చేర్చుకోవడంకోసం జనతాలో ప్రవేశం వరకు లను సడలించవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

డి. ఎం. కె. అభ్యర్థుల జాబితా మే 15 న ప్రకటన

మదురై, మే 12— తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలలో డి. ఎం. కె. అభ్యర్థుల జాబితా, పార్టీ ఎన్నికల ప్రణాళిక మే 15వ తేదీన పార్టీ ప్రత్యేక మహాసభలో ఇక్కడ ప్రకటించడం జరుగుతుందని, అహ్వాన సంఘ సభ్యుడు కార్యనిర్వాహకులలో ఒకరైన శ్రీ ముత్తు రామలింగం నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

వచ్చే మూడు సంవత్సరాలలో గ్రామీణులకు వైద్య సౌకర్యాలు

— కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి వెల్లడి

లక్నో మే 12 — కేంద్రం ఇటీవల ప్రకటించిన 100 కోట్లరూపాయల పథకం క్రింద వచ్చే మూడు సంవత్సరాలలో దేశంలోని గ్రామీణులందరికీ మందులతో సహా వైద్య సౌకర్యాలు లభిస్తాయి.

నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ ఆ విషయం చెప్పాడు ఆ పథకాన్ని అక్టోబరు రెండు, గాంధీ జయంతి నాటినుంచి ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన చెప్పాడు వచ్చే మూడు సంవత్సరాల లోపలకు మొత్తం గ్రామీణులకు విస్తరింపజేయడం జరుగుతుందన్నారు.

ఆ పథకంక్రింద, ఆరోగ్యపరిజ్ఞానాన్ని తమకోసంతోపాటు దేశీయ ఔషధాలు అలోపతి మందులుకూడా చౌకగా లభ్యం అయ్యేటట్టు చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

దేశీయ వైద్య విధానాలను పూర్తిగా ఉపయోగించుకోడానికి, దేశంలోని ఆయుర్వేద, ఇతర వైద్య పద్ధతులలో వచ్చే నాలుగు, అయిదు రోజులలో పర్యటన జరపనున్నట్టు శ్రీ రాజ్‌నారాయణ్ తెలియజేశారు

ఆ పథకానికి కొన్ని ప్రదేశాల సంస్థలు సహాయం అందజేయవచ్చునని రాష్ట్రపతి అయన చెప్పారు

హైదరాబాద్‌లో సోషల్‌వర్క్ కాలేజి స్వాతకోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13— హైదరాబాద్‌లోని సోషల్ వర్క్ కళాశాలకు యు. జి. సి. పథకం సమకూర్చే ప్రయత్నం చేస్తున్నట్టు దానికి త్వరలో పోస్టుగ్రాడ్యుయేట్ కళాశాలగా రూపొందించేలా చర్యలు తీసుకున్నట్టు శ్రీమతి రోడా మిస్త్రీ మొన్న వెల్లడించారు.

సోషల్ వర్క్ కళాశాల స్వాతకోత్సవానికి అధ్యక్షతవహించారు.

సోషల్ వర్క్ పి డిగ్రీలు అందుకున్న పెళ్ళికి వర్తిపికెట్లు కాదని, ప్రత్యేక శిక్షణపొందుతున్న ఈ విద్యార్థినీ విద్యార్థులకు రాయలసీమ అభివృద్ధి మండలం కూడా ఉద్యోగాలు ఇవ్వనున్నట్టు ఆమె చెప్పారు.

దేశంలో సోషల్ వర్క్ కళాశాలలు మూడే వున్నాయని, ప్రస్తుతం ఇక్కడ డిప్లొమాలు గుర్తింపబడ్డాయని, త్వరలో డిగ్రీలనుకూడా గుర్తిస్తారని శ్రీమతి రోడామిస్త్రీ తెలిపారు.

సంఘసేవకులమని చెప్పుకొనేవారు దారి మంది అనర్హులని, నిజమైన సాంఘిక సేవా కార్యకర్తలను ఈ కళాశాల తయారుచేస్తుందని అన్నారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి.ఎస్. శాస్త్రి 15 మంది విద్యార్థినీ విద్యార్థులకు పట్టా ప్రదానం చేశారు

శ్రీమతి మమరలక్ష్మి వందనసమర్పణ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి

ఆర్. టి. సి. లో అవకతవకలపై విచారణకు సంఘం

గవర్నరుకు ఆర్గురు ఎం. ఎల్. ఎ.ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12— రోడ్డు రవాణా సంస్థలో జరుగుతున్న అవకతవకలను దర్యాప్తు జరపడానికి విస్తృతమైన కమిటీని వేయాలని, దర్యాప్తు పరిధిలో రవాణా శాఖమంత్రి, రవాణాసంస్థ చైర్మన్‌లను చేరవలసి నుంచి తొలగించాలని నూరిస్తూ అరుగురు శాసనసభ్యులు నేడు గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీకి ఒక వినతిపత్రం సమర్పించారు.

శాసనసభ్యులు శ్రీయుతులు విశ్వంభరరావు వెంకటరత్నం, ఎస్. జైపాల్ రెడ్డి, ఎం. కొండలరావు, ఎ. శ్రీరాములు, ఇ. అయ్యపురెడ్డి, ఎల్. నారాయణ సంతకాలతోవున్న ఈ వినతిపత్రాన్ని గవర్నరుకు శ్రీ విశ్వంభరరావు వెంకటరత్నం అందజేశారు.

పార్లమెంటు ఎన్నికల సందర్భంలో రవాణా సంస్థ 60 లక్షల రూపాయలు పెట్టించి 20 జీపులు, మూడు అంబాసిడర్ కార్లు కొనుగోలు చేసి, ఎన్నికల ప్రచారానికి వినియోగించారని వినతి పత్రంలో ఆరోపించారు.

సంస్థకు కావలసిన వస్తువులు కొనుగోలుకు పర్చేజ్ కమిటి వున్నా, దానితో సంబంధం లేకుండా లక్షల రూపాయలు విలువగల వస్తువులు కొనుగోలు చేశారని వినతి పత్రంలో ఆరోపించారు.

వాతావరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12— నిన్న తుపాను రూపం దరించిన వాయుగుండం ఈశాన్యంగా వయవించి నేటి ఉదయం విశాఖపట్నానికి 600 కిలో మీటర్లలో పడమర దిశలో ఈశాన్యంగా కేంద్రీకృతమై వున్నది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో చెదురుమదురుగా ఉరుములతో కూడిన జల్లులు పడ్డాయి. రాష్ట్రంలో మిగతా ప్రదేశాలలో వాతావరణం పొడిగా వున్నది.

తెలంగాణాలోని కొన్ని ప్రదేశాలలో పగటి ఉష్ణోగ్రత అతి తక్కువగా వున్నది. విశాఖపట్నంలో అత్యధిక పగటి ఉష్ణోగ్రత 40 సెంటిగ్రేడ్ డిగ్రీలు రికార్డు అయ్యింది.

రాబోయే 48 గంటలలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా వుంటుంది.

జంట నగరాలలో రాబోయే 48 గంటలలో మేఘావృతం మేఘావృతమై వుంటుంది. పగటి ఉష్ణోగ్రతలో మార్పు ఉండదు.

అన్నా డి.ఎం.కె. కాంగ్రెసు చర్చలలో ప్రతిష్టంభన

మద్రాసు, మే 12— కాంగ్రెసు అన్నా డి.ఎం.కె ల మధ్య ఎన్నికల పొత్తుగురించి జరుగుతున్న చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినట్టు టి.ఎస్ వి.కి. వర్గాలు తెలియజేశాయి.

రాష్ట్ర శాసనసభలోని 234 స్థానాలలో 185 స్థానాలు తమ పార్టీకి కేటాయించాలని అన్నా డి. ఎం. కె. కోరడమే ప్రతిష్టంభనకు కారణమని ఆ వర్గాలు తెలియజేశాయి.

తమ పార్టీకి కనీసం 90 సీట్లు కేటాయించాలని కాంగ్రెసు కోరుతున్నది.

రాజస్థాన్ కాంగ్రెసు ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, మే 12— రాజస్థాన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గిరిధర్‌లాల్ వ్యాస్ నాయకత్వాన రాజస్థాన్ ప్రదేశ్ ఎన్నికల సంఘాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీబ్రహ్మానందరెడ్డి ఏర్పాటు చేశారు.

14 మంది సభ్యులతో ఆ సంఘంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి, మాజీ కేంద్ర మంత్రులు శ్రీ రామనివాస్ మిర్ధా, శ్రీ జగన్నాథ్ పహాడియాలు కూడా వున్నారు.

ఆ ఎన్నికల సంఘంలో కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ ఎన్నికల పరిశీలకుడిగా వుంటారు

ఇందిర ఎన్నికల సభల ఖర్చుల క్రింద 69 వేలు చెల్లింపుకు టి.ఎన్. సి.సి.కి నోటీసు

మద్రాసు, మే 12— మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇటీవలి లోకసభ ఎన్నికలలో కాంగ్రెసు తరపున ప్రచారానికై రాష్ట్రంలో ప్రసంగించిన సభల నిమిత్తం రాష్ట్రప్రభుత్వం అర్చుచేసిన డబ్బుకింద 69 వేలరూపాయలను చెల్లించవలసిందనితమిళనాడు ప్రభుత్వం తమిళనాడు కాంగ్రెస్ కమిటీకి నోటీసు ఇచ్చింది. శ్రీమతి గాంధి ప్రసంగించిన సభలలో వేదికల నిర్మాణం, లౌడ్‌స్పీకర్ల ఏర్పాటు మున్నగు వాటికై ఈ అర్చు జరిగింది ప్రభుత్వం నుంచి నోటీసు అందిందని, దానిని తాము పరిశీలించగలమని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. తుర్గయ్య మూపనార్ చెప్పారు.

'జనతా పార్టీ అవినీతిపరులకు శరణాలయం కాబోదు'

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి ఫెర్నాండెజ్ స్పష్టీకరణ

బొంబాయి, మే 12— అవినీతి ఆరోపణలున్న వారివి. న్యాయసంబంధమైన విచారణలో వారు నిర్దోషులని తేలనంత వరకు జనతాపార్టీలో చేర్చుకోవడం జరగదని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ నేడిక్కడ స్పష్టపరిచారు. బొంబాయి జర్నలిస్టుల యూనియన్ నిర్వహించిన "మీట్‌దిప్రెస్" కార్యక్రమంలో ప్రశ్నలకు జవాబు చెబుతూ ఆయన పై విధంగా అన్నాడు.

జనతా పార్టీ అవినీతిపరులకు శరణాలయం కాకూడదని ఆయన స్పష్టపరిచారు. జనతా పార్టీలో చేరాలని ప్రయత్నిస్తున్న కొంతమందిపై దృష్టిలో పెట్టుకొని ఆయన పై విధంగా అన్నాడు.

జనతాపార్టీలో చేరడంద్వారా తమను తాము ప్రక్షాళనం చేసుకోవాలని ఎవరైనా అనుకుంటే వారు ఘోరంగా పొరపడినట్టేనని శ్రీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు.

ఈ ప్రక్షాళన అనేది న్యాయబద్ధ పద్ధతులద్వారా జరగవలసిందని ఆయన అన్నాడు.

టెంపోను లారీడీకొనగా ఏడుగురి మృతి

పూనె, మే 12— ఇక్కడకు దక్షిణంగా 45 కిలోమీటర్ల దూరంలో పూనె-బెంగుళూరు జాతీయ రహదారిపైగల పరోల్ గ్రామం వద్ద ఒక టెంపోను ఒక సరుకుల లారీ డీకొనగా, ఒక వివాహ బృందానికి చెందిన ఏడుగురు వ్యక్తులు చనిపోయారు. చనిపోయినవారిలో ఒక స్త్రీ కూడా వున్నది.

28 మంది సర్పంచ్‌లు కాంగ్రెసుకురాజీనామా

మహబూబాబాద్ సమితిలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12— మహబూబాబాద్ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ రావూరి వీరయ్య, మరొక 28 మంది సర్పంచులు కాంగ్రెసు నుంచి తప్పుకొని జనతాలో చేరుతున్నట్టు జనతా పార్టీ కార్యదర్శి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

దీపావళిన రానున్న వరంగల్లు లోకసభ ఉపఎన్నికలలో పలితం కాంగ్రెసుకు వ్యతిరేకంగా మారే అవకాశం వున్నదని కూడా ఆమె అన్నారు.

చెంగల్పట్టు జిల్లాలో 2 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలు

చెంగల్పట్టు, మే 13— తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల సందర్భంగా చెంగల్పట్ జిల్లాలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని జిల్లా కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం కాంచీపురంలో విలేకరులకు చెప్పాడు.

ఈ జిల్లాలోని 176 అసెంబ్లీ సీట్లలో నాలుగు సీట్లు రిజర్వు స్థానాలు అని ఆయన పేర్కొన్నారు.

చెంగల్పట్టు జిల్లాలో 21.06.075 మంది ఓటర్లలో 10.15 913 మంది మహిళా ఓటర్లు అని ఆయన తెలియజేశారు.

పోటీ ఎన్నికలలో ఓటు చేయదానికై 2.209 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.

స్పానిష్ కమ్యూనిస్టు నాయకురాలికి స్వేచ్ఛ

మాడ్రిడ్, మే 13— ఎనభై రెండు సంవత్సరాల వయస్సుగల స్పానిష్ కమ్యూనిస్టు పార్టీ ప్రెసిడెంట్ డోలోరెస్ ఇబ్రూరీ వ్యవదేశం తిరిగి రావడానికి మొన్న స్పానిష్ ప్రభుత్వం అనుమతించింది.

"లా పాసియనేరియా" అని ప్రసిద్ధి చెందిన శ్రీమతి ఇబ్రూరీ స్పానిష్ అంతర్యుద్ధం ముగిసిన నాటినుంచి సోవియట్ యూనియన్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నారు.

ఈ కమ్యూనిస్టు నాయకురాలికి స్పానిష్ పౌరసత్వం ఉరితీయడంద్వారా స్పానిష్ ఎంబసీకి అనేక మిచ్చారు.

'జనతా పార్టీ అవినీతిపరులకు శరణాలయం కాబోదు'

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి ఫెర్నాండెజ్ స్పష్టీకరణ

బొంబాయి, మే 12— అవినీతి ఆరోపణలున్న వారివి. న్యాయసంబంధమైన విచారణలో వారు నిర్దోషులని తేలనంత వరకు జనతాపార్టీలో చేర్చుకోవడం జరగదని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ నేడిక్కడ స్పష్టపరిచారు. బొంబాయి జర్నలిస్టుల యూనియన్ నిర్వహించిన "మీట్‌దిప్రెస్" కార్యక్రమంలో ప్రశ్నలకు జవాబు చెబుతూ ఆయన పై విధంగా అన్నాడు.

జనతా పార్టీ అవినీతిపరులకు శరణాలయం కాకూడదని ఆయన స్పష్టపరిచారు. జనతా పార్టీలో చేరాలని ప్రయత్నిస్తున్న కొంతమందిపై దృష్టిలో పెట్టుకొని ఆయన పై విధంగా అన్నాడు.

జనతాపార్టీలో చేరడంద్వారా తమను తాము ప్రక్షాళనం చేసుకోవాలని ఎవరైనా అనుకుంటే వారు ఘోరంగా పొరపడినట్టేనని శ్రీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు.

